# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 27-1-2026 పేజీలు : 16




## 294 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన

# మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట జనవరి 26, ప్రజా జ్యోతి**

వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో సుమారు 294 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్ స్టేడియం, సీసీ రోడ్డుడ డ్రైనేజ్, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సమాచార రెవిన్యూ, గృహ నిర్మాణాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.తొలుత బైక్ ర్యాలీగా వెళ్లి మంత్రి పొంగులేటి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఐనవోలు మండల పరిధిలోని లింగమేరిగూడెం సర్పంచ్ దామెర యాకన్న వార్డు మెంబర్ పెసరు రాజమ్మ నీరటి ఎల్లయ్య మరియు వర్ధన్నపేట టౌన్ 7వ, 8వ వార్డు నుంచి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నుంచి 50 మందిని మాజీ..

మిగతా 7లో...

# ఎత్తులు, పైఎత్తులు



వరంగల్ : మున్సిపాలిటిలను కైవసం చేసుకునేందుకు పార్టీలు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, ప్రతిపక్షాలు వ్యూహాలు రచిస్తున్నాయి. సత్తా చాటాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే ఎత్తులు, పైఎత్తు లు, నినాదాలు, ప్రతినినాదాలతో నగరంలో రాజకీయసందడి సృష్టించాయి. కా ర్పొరేషన్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేతలు అభ్యరులను ప్రకటించడ మే కాకుండా ప్రచారాన్ని సైతం ప్రారంభించడంతో నగరంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.



## బీజేపీకి మాజీ ఎమ్మెల్యే రాజీనామా..

### త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్న ఆరూరి రమేష్



### మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్

# మావోరి తెగ ప్రతినిధులు

### గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన

### కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క



**మేడారం/ములుగు జిల్లా ఎస్పీ స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్?కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో

మిగతా 9లో...

# ఘనంగా గణతంత్ర దినోత్సవం జాతీయ జెండాని ఆవిష్కరించిన కలెక్టర్

**పోలీస్ గౌరవ వందన స్వీకరణ జిల్లా అభివృద్ధి పైన సందేశం**

**సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు**

**జిల్లాలో సమగ్ర అభివృద్ధి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 26 (ప్రజాజ్యోతి) : అన్ని రంగాల్లో జిల్లాలో అభివృద్ధి గణనీయం గా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 77 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా లో ఘనంగా జరిగాయి. కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం స్థానిక స్టేడియం లో ఏర్పాటు చేసిన వేడుకలకి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. పరేడ్ నిర్వహణ ముగిసిన అనంతరం జిల్లాలోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సమగ్ర సందేశాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా ప్రజలకు తెలియజేసారు. చేనేత రుణ మాఫీ పథకం క్రింద 293 మంది లబ్దిదారులకు గాను రూ. 2,06,25,000/- రూపాయల చెక్కుని అందించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులకు, వారి సిబ్బంది కి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందించారు. చివరగా పోలీస్, వ్యవసాయం, ఉద్యనవన, జిల్లా గ్రామీణభివృద్ధి, మెప్మా, తదితర శాఖల వారు పెట్టిన స్టాల్స్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్ లు,డీసీపీ పరిశీలించి ఏర్పాటు తీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజ్యేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీవో లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్కరాజుపల్లిలో విద్యార్థుల శారీరక వికాసానికి రెయిన్బో యూత్ సేవలు





**తరిగొప్పుల జనవరి 26 ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శారీరక వికాసం, క్రీడల ప్రోత్సాహాన్ని లక్ష్యంగా చేసుకుని రూ. 1,50,000 విలువైన క్రీడా సామగ్రిని రెయిన్బో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బొగం అనూప్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా విటెక్ సిస్టమ్స్ ఐటి ప్రవేట్ లిమిటెడ్ ఇంచార్జి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడల్లోనూ యువత ముందుండాలని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సరిత రెడ్డి మాట్లాడుతూ, రెయిన్బో యూత్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని, విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేల ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్బో యూత్ అధ్యక్షులు బొగం అనూప్ గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు ఉపసర్పంచ్ సురేష్ రెయిన్బో సభ్యులు అంకం రాజు, హరిప్రసాద్, జొన్నగోని రవి రాజు, అక్తర్, సాంబరాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాజేడు, జనవరి 26, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. 26 జనవరి 1950వ సంవత్సరాన దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. మండలకేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, ఎంఈఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలు, బ్యాంక్ లు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలు, ప్రవేట్ సంస్థలలో ఆయా కార్యాలయాల అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలను పంచారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాసరావు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్తల ఆశయాలను



నెరవేరుద్దాం...మన దేశ ప్రజలందరూ ఆనందంగా, ఆత్మగౌరవంతో, సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఉన్నతికి పాటుపడుదామని, రాజ్యాంగ స్ఫూర్తి మువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తుందని, మండల ప్రజలందరికీ, ఉద్యోగస్తులకు, విద్యార్థులకు, మేధావులకు అఖండ భారతజాతికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ విజయ, పోలీస్ అధికారులు, ఎంఈఓ వెంకటేశ్వరరావు, వైద్యాధికారి కొమరం మహేందర్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**మండలంలో ఘనంగా ఘనంతంత్ర వేడుకలు**

**పలిమేల జనవరి 26 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం రోజున తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో బాగంగా తహసిల్దార్ అనిల్ ఆధ్వర్యం లో కార్యాలయ ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం కార్యాలయ సిబ్బంది స్వీట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్, ఎంపీడీవో సాయి పవన్, గ్రామ సర్పంచ్ జవ్వాజి పుష్పలత తిరుపతి, ఎంపీఓ ప్రకాష్ రెడ్డి మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**మహాముత్తారం,జనవరి 26 ప్రజాజ్యోతి**



ములుగుపల్లి గ్రామంలో పురుషోత్తం పెద్ద రామయ్య ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఆయన వెంట రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్ గ్రామ నాయకులు భూతం మధుకర్ వేముల బాలకృష్ణ పలువులు నాయకులు ఉన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం,జనవరి26. ప్రజాజ్యోతి**



మహాముత్తారం మండల కేంద్రం లోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ కొండగొర్ల బాపు సహకారంతో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రాగి జావా కొరకు 90 స్టీల్ గ్లాసులు మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి చేతుల అందించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మాచర్ల శైలజ, పాఠశాల ఉపాధ్యా యులు ఎం. కవిత, ఎస్. అపర్ణ, బి. అనిల్, ఏ శారదా, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రోజా, సిఆర్పి కవిత, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ శ్యామల, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, ఐఆర్పి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏవివి కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 26(ప్రజాజ్యోతి):**



77వ జాతీయ గణతంత్ర దినోత్సవ వేడుకలను నగరంలోని ఏవివి కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొడిమాల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రజల్లో జాతీయ భావం, దేశభక్తి పెంపొందించేలా బైకులపై జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీని ప్రారంభిస్తూ కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులు సరదాలు, ఆనందం కోసం ఎక్కువగా ప్రాముఖ్యత ఇస్తున్నారని, వీరిని జాతీయతపై మరియు దేశభక్తి పెంపొందించడం చాలా ముఖ్యమని అన్నారు. వారిని సన్మార్గంలో తీసుకురావాలంటే జాతీయభావం ఎంతో ముఖ్యమని దీనివల్ల విద్యార్థులలో మార్పు వచ్చి దేశాభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ భూజేందర్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, అధ్యాపకులు బి గోపి, సంజీవ, డాక్టర్ శ్రీధర్, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాయి, ధీరజ్ ,పూర్ణ చారి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో యూత్ నూతన అధ్యక్షుడిగా గోరంతల రాజేంద్రప్రసాద్ ఎన్నిక

**తరిగొప్పుల జనవరి 26 ప్రజాజ్యోతి**



అక్కరాజుపల్లి రెయిన్బో యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోరంతల రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు సమావేశమై, యువత ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాలు, విద్య--ఉద్యోగ అవకాశాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని చర్చించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గోరంతల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెయిన్బో యూత్ అసోసియేషన్?ను మరింత బలోపేతం చేసి యువతకు మార్గదర్శకంగా నిలుస్తామని, సామాజిక సేవలు, అవగాహన కార్యక్రమాలు, యువత సంక్షేమ కార్యక్రమాలను ప్రాధాన్యంగా చేపడతామని తెలిపారు. సంఘం సభ్యులందరి సహకారంతో సంస్థ పేరు ప్రతిష్టలను పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా సంఘం సభ్యులు గోరంతల రాజేంద్రప్రసాద్?కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.

## ప్రసూతి ఆసుపత్రిలో రోగులకు గుడ్ల పంపిణీ



**వరంగల్ సిటీ, జనవరి 26(ప్రజాజ్యోతి):**
బివి రావు 30వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి హాస్పటల్ నందు సోమవారం నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మరియు మార్తినేని ధర్మారావు ఆధ్వర్యంలో రోగులకు ఉడకపెట్టిన గుడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గుడ్డు పోషకాహార విలువలను వివరించి, రోగుల ఆరోగ్య పరిరక్షణలో గుడ్డు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోళ్ల రైతులు శ్యామ్ సుందర్ రావు, రమణ రెడ్డి,రామ్ ప్రసాద్, ఆవుల చంద్రయ్య, కిషన్ రావు,రామ రావు, రాజేంద్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్, పాషా, రవీందర్ రావు, రాంబాబు, ఇతర కోళ్ల రైతులు మరియు ఉద్యోగులు సుమన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెంకటాపురం,జనవరి 26 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానికత హసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వేణుగోపాల్,మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో జిమ్మిలాల్,పోలీస్ స్టేషన్లో,ప్రభుత్వ ఆసుపత్రిలో,ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాల,ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు,ప్రవేట్ పాఠశాలలతో పాటు మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండాలను ఎగురవేశారు.ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు జాతీయ జెండాలను పట్టుకొని మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట బోలో భారత మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.దశాబ్దాల పోరాట స్ఫూర్తి ఆకాంక్షలకు అక్షర రూపం దాల్చిన ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 శుభదినం కాబట్టి దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అధికారులు,రాజకీయ నాయకులు మాట్లాడుతూ…స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వతంత్రం తెచ్చిన పలువురు స్వతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు.మహనీయుడు అంబేద్కర్ త్యాగఫలం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు కోట్లాదిమంది భారతీయుల ఆశలు,ఆకాంక్షలు ఫలించి,మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యాంగా అవతరించిన సుదినం మనందరికీ గర్వకారణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,కార్యాలయాల సిబ్బంది,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**వరంగల్ సిటీ, జనవరి 26(ప్రజాజ్యోతి):**



నగరంలోని ఉర్సు బై పాస్ రోడ్డులో గల ఫోర్ట్ వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ బానోత్ సాయిరాం నాయక్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం, రాజ్యాంగ విలువల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది భరత్, శివరాం, నవీన్, అఖిల్, జీవా మరియు డాక్యుమెంట్ రైటర్స్ గోనె రాంప్రసాద్, సాయి, అన్వేష్(లడ్డు), నామల చందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాహసిల్దార్ కే. విజయలక్ష్మి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అనిత జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపనచేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దాసరి సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జీతాలాపన చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు నేలకొరిగి తమ ప్రాణాలను వదిలిపెట్టి మనందరికీ స్వేచ్ఛ వాయువులు ప్రసాదించిన శుభ దినమే మన స్వతంత్ర దినోత్సవం దేశ మంతటా ఘనంగా జరుపుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది,మండల ప్రజా పరిషత్ సిబ్బంది, అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచ్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డి పల్లెలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- బంజారా వేషధారణలో జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్**

**నల్లబెల్లి, జనవరి 26(ప్రజాజ్యోతి):**



మండలంలోని బుచ్చిరెడ్డి పల్లె లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఇట్టి వేడుకలలో సర్పంచ్ భూక్య భద్రమ్మ భావ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. దేశంలోనే తొలిసారిగా బంజారా జాతి సంస్కృతి, ఉనికిని ప్రపంచానికి చాటాలని సర్పంచ్ భూక్య భద్రమ్మ బంజారా వేషధారణలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. తమ మూలాలను మరచిపోకుండా ఇప్పటికీ లంబాడీల వస్త్ర ధారణను కొనసాగించడం అభినందనీయమని పలువురు గ్రామస్తులు కొనియాడారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ యూన్నీ రెడ్డి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు.77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండల పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు,దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.అనంతరం రాజీవ్ చౌరస్తా ప్రాంగణంలో రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ మచ్చ రమేష్ ,జాతీయ జెండా నూ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు మరవలేము అనీ,మరపురాని త్యాగాల పోరాటాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ గణతంత్రమని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన సరికొండ కృష్ణారెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,రాయపర్తి టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్, మరియు మండల ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన బాల్నే వెంకన్న

**చెన్నారావుపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)** దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ... అమరవీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా వాయువులని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లనే నేడు



అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని, శాంతియుత మార్గంలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్, మండల అధికార ప్రతినిధి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు,మండల ప్రధాన కార్యదర్శిలు,మండల కార్యదర్శిలు, మండల యూత్ ప్రెసిడెంట్, మండల ఉపాధ్యక్షులు,మండల కమిటీ సభ్యులు,మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు,మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,వార్డు మెంబర్లు,మాజీ వార్డ్ మెంబర్లు,గ్రామ యూత్ నాయకులు,ముఖ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హై స్కూల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26** భారత రాజ్యాంగ ఆవిర్భావాన్ని స్మరించుకుంటూ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గణపురం మండలంలోని ఎంజీఎం హై స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రభాతభేరితో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం 120 మీటర్ల భారీ తిరంగ జెండాతో ర్యాలీ నిర్వహించగా, పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమై, జాతీయ గీతాలాపన అనంతరం దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు దేశభక్తి ప్రసంగాలు, నృత్యాలు, పాటల ద్వారా గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు



విద్యార్థుల్లో దేశంపై ప్రేమతో పాటు బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చివరగా మిఠాయిల పంపిణీతో కార్యక్రమం ముగిసింది. ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేసిన మణికంఠ ఫౌండేషన్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు 50కు పైగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించరు విద్యార్థులను చదువులో ప్రోత్సహించి ఉత్తమ భవిష్యత్తు దిశగా నడిపించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అరెల్లి మణికంఠ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అశోక్,వి. జ్యోతి - ఎస్.ఏ (గణితం),వి.సత్యనారాయణ -ఎస్.ఏ (భౌతిక శాస్త్రం) పాల్గొని విద్యార్థులకు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అరెల్లి మణికంఠ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,పరీక్షలను భయంతో కాకుండా ధైర్యంతో ఎదుర్కోవాలి ఎప్పుడూ పాజిటివ్?గా ఆలోచించాలి. క్రమశిక్షణతో కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలుగుతారు. మీ విజయం మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలుస్తుంది అని



తెలిపారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ,మణికంఠ ఫౌండేషన్ చేపడుతున్న విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో చదువుకు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

# చెల్పూర్ కార్యదర్శికి ఉత్తమ పురస్కారం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. సోమవారం భూపాలపల్లిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ చేతుల మీదుగా ఆయన



ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పంచాయతీ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నందుకు గాను ఆయనకు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది హేమంత్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్ల మండల కేంద్రంలోని పశు ఆరోగ్య ఉపకేంద్రం వద్ద 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పశు సంపద సహాయకులు దాసరి శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పశు వైద్య కేంద్రం వెంకట్రావుపల్లి పశు వైద్య సహాయ చికిత్సకులు వివేక్,కుమార్,వార్డు సభ్యులు మేకల సుధాకర్,ఆఫీస్ సబార్ట్ నెట్ మొగిలి, గ్రామపంచాయతీ సిబ్బంది రమణయ్య, బాలయ్య,పాడి రైతులు పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు

**వర్దన్న పేట, జనవరి 26 ప్రజా జ్యోతి**



గీత కార్మికుడిని పరామవరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లాబర్తి గ్రామానికి చెందిన నాల్లం సుధాకర్ గౌడ్ రోజువారి వృత్తిలో భాగంగా తాడు చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో కాలు జారీ క్రిందికిపడడం వల్ల రెండు కాళ్లు విరగడం జరిగినది. వరంగల్ జిల్లా లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో సోమవారం చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ ,గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతల రమేష్ గౌడ్,తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాల్లం సంపత్ గౌడ్ వారిని పరమార్శించడం జరిగింది. ప్రభుత్వం నుండి ఎక్సిగ్రేషియా, బీసీ కార్పొరేషన్ నుండి వచ్చే హాస్పిటల్ ఖర్చులు సుధాకర్ గౌడ్ కు వచ్చే విధంగా చేసి మిమ్ములను ఆదుకుంటామని భరోసా ధైర్యం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంజాల హరీష్ గౌడ్ ముప్పిడి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి

**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి**



రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణం లో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాయపర్తి సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి జెండా ఆవిష్కరణ చేసి77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు గడుస్తుందని ఆనాటి మహానుభావులు డాక్టర్ బి ర్ అంబేద్కర్ భారత ప్రజలకు భారత రాజ్యాంగాన్ని రాసి ఎంతో మేలు చేశారని దానివల్లనే భారత ప్రభుత్వం పాలన కొనసాగుతుందని వెల్లడించారు. రాజ్యాంగం లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు ఏ హక్కులు లేకపోలేదు .నన్ను సర్పంచ్ గా ఎన్నుకోవడానికి కారణం భారత రాజ్యాంగం అందువలన నేను సర్పంచి గా ఎన్నుకోబడ్డానుఅని గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వినోద్ కారోబార్ రామచంద్రయ్య,వార్డ్ నెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు విద్యావంతులు పాల్గొన్నారు.



# కేటీపిపిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గణపురం ప్రజాజ్యోతి జనవరి 26

గణపురం మండలం చెల్పూర్ 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ గారు అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ విద్యుత్ ఉద్యోగులు అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆల్ సుపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇంజనీర్స్,అసోసియేషన్ నాయకులు వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు విద్యుత్ ఉద్యోగులు అర్టీజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ సేవలు మరువలేనివి

## పోలారం సర్పంచ్ అంబాల రాజబాబు

మహాముత్తారం,జనవరి 26. ప్రజాజ్యోతి

గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలారం గ్రామపంచాయతీలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ శివకుమార్ ను సంస్థ తరపున చేస్తున్న మంచి పనులను గుర్తించి గ్రామ సర్పంచ్ అంబాల రాజబాబు శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజబాబు మాట్లాడుతూ నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ మా గ్రామంలో కూరగాయ గింజలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రైతులకు సేంద్రియ వ్యవసాయం ఏ విధంగా చేయాలో తెలియజేశారు. మరియు సోలార్ స్ట్రీట్ లైట్లు పెట్టించారు.ఇవే కాక భవిష్యత్ లో మరెన్నో మంచి పనులు చేయాలని సంస్థవారిని కోరారు.మంచి పనులు చేస్తున్న నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థకు మరియు హెచ్డిఎఫ్సి బ్యాంకు వారికి మరియు నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ మేనేజర్ రూబాన్, ఇంజనీర్ శ్రీకాంత్, ఆగ్రో నమిస్ట్ సూర్యకు ధన్యవాదాలు



తెలియజేశారు.ఈకార్యక్రమంలో పోలారం గ్రామ సర్పంచ్ అంబాల రాజబాబు ఉప సర్పంచ్ ఉల్లెల కాంత గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంపత్ మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# బాధితుడికి అండగా గ్రామస్థులు

## రాధారపు గణేష్‌చికిత్స నిమిత్తం రూ. 64 వేల ఆర్థిక సాయం



చెన్నారావుపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)

మానవత్వాన్ని చాటుకుంటూ, ఆపదలో ఉన్న తోటి గ్రామస్థుడిని ఆదుకోవడానికి చెన్నారావుపేట గ్రామస్థులు ముందుకొచ్చారు. గత కొద్దిరోజుల క్రితం ఈర్య తండా గ్రామంలో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాధారపు గణేష్?కు గ్రామస్థులు సేకరించిన చందాలను సోమవారం అందజేశారు.వివరాల్లోకి వెళ్తే... కొసవాడకు చెందిన గణేష్?పై జరిగిన దాడిలో తలకి తీవ్ర గాయమైంది. చికిత్స నిమిత్తం భారీగా ఖర్చు అవుతుండటంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు, స్వచ్ఛందంగా చందాలు సేకరించారు. మొత్తం రూ. 64,000 నగదును పోగు చేసి, సోమవారం రోజు సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు రాసమల్ల రజిత-సతీష్, ఉప్పుల రాజు-రాధిక, మూడు రమేష్?లతో పాటు ఉప్పునూతల రాజు, ననుమాస సాయికుమార్, రాయరాకుల శ్రీకాంత్, చపర్తి వంశీ, వైనాల అశోక్, గూగులోతు రాజేందర్, భుక్య రాజు, సురేష్ పాల్గొన్నారు.

# మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా

టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్

మండల కేంద్రంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి జాతీయ జెండాను ఆవిష్కరించి గీతలాపన చేశారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. వారు మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధులు నేలకొరిగారు.రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ క్రమశిక్షణ ఐక్యత



దేశభక్తితో ముందుకు సాగాలనిఅన్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి నాయకులు సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన తాసిల్దార్



చెన్నారావుపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)

దేశ వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా సోమవారం ఉదయం చెన్నారావుపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ (ఎమ్మార్వో) అబిద్ అలీ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) గౌరవ వందనం నిర్వహించారు.జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మండల అధికారులు,పోలీస్ అధికారులు, పాఠశాల విద్యార్థులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం ప్రజాజ్యోతి జనవరి 26

గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంతాల సమ్మిరెడ్డి తండ్రి పాపిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం దశదినకర్మలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే వెంట జిల్లా అధ్యక్షుడు బట్టు.కరుణాకర్,సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ మొగిలి శంకర్,మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి,వీరమల్ల వీరారెడ్డి ఒద్దుల మల్లారెడ్డి మామిడాల శరత్ బాబు జన్ను శరత్ బాబు తదితరులు ఉన్నారు.

# బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

గణపురం ప్రజాజ్యోతి జనవరి 26




77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో గణపురం మండల కేంద్రం లో అధ్యక్షుడు హఫీజ్ అధ్యక్షతన నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండా ను ఆవిష్కరించిన బిఆరెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు,మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి సీనియర్ నాయకులుడు భైరగాని కుమారస్వామి గౌడ్ గంజి జన్నయ్య,తంగళ్లపెల్లి వెంకన్న,మామిండ్ల సాంబయ్య,వార్డు సభ్యులు పాశికంటి రామకృష్ణ,పబ్బ సమత రవీందర్, మాజీ సర్పంచ్ లు కట్ల ప్రశాంతి శంకరయ్య పెంచాల రవీందర్, జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి,నాయకులు గండు శ్రీధర్, సింహాచలం,బోట్ల స్వామి యూత్ నాయకులు ఎండీ వాజిత్,టి. సాయి వర్ధన్,చక్రి, సాయిరాం,అభి,వడ్లకొండ రాహుల్, ఎండీ షఫీ,గడ్డమిది రాకేష్, ఎండీ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..!

**-మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేసిన సర్పంచ్ రాజు యాదవ్**



**సంగెం,జనవరి 26 (ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేస్తూ జండా వందనం చేశారు.ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల రాజు యాదవ్ మాట్లాడుతూ...రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు.సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు.భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోల్కనూరి స్వామి,వార్డు మెంబర్లు,మెంత్తుల శ్రీనివాస్,కోల్కనూరి దివ్య-రాజు,పోశాల స్రవంతి-రాజేష్,శోభ,ఉడుత అనిల్ యాదవ్,మల్లేశం,కోల్కనూరి స్వాతి-రాజు,పంచాయతీ కార్యదర్శి సుంకరి శ్రావణి,మాజీ సర్పంచి రాంరెడ్డి,అంగన్వాడి టీచర్ గన్ను అరుణ,సిఏ.సుహాసిని,గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, యువత,తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాక రూపంలో గణపేశ్వరుడి అలంకరణ



గణపురం ప్రజాజ్యోతి జనవరి 26 ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం త్రివర్ణ పతాకం అలంకరణలో గణపేశ్వర స్వామిని కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**జాతీయ జెండా ఆవిష్కరించిన ఏఎస్ఐ లక్ష్మి మూర్తి**



**చెన్నారావుపేట జనవరి 26 (ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ లక్ష్మణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం పోలీసు సిబ్బంది త్రివర్ణ పతాకానికి ప్రత్యేక గౌరవ వందనం సమర్పించారు. దేశభక్తి ఉట్టిపడేలా పోలీసులు ఆలపించిన జాతీయ గీతం అందరినీ ఆకట్టుకుంది. దేశ రక్షణలో పోలీసుల పాత్ర మరియు రాజ్యాంగ విలువలను గౌరవించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఏఎస్ఐ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి లో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవం

**కలం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**



**నల్లబెల్లి, జనవరి 26( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కలం ప్రెస్ క్లబ్? ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వొళ్లాజీ సురేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత్ మాతాకీ జై' రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ చేసిన నినాదాలు మార్మోగాయి.?అనంతరం జరిగిన సభలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొమ్మరాజు మాట్లాడుతూ. దేశానికి దిశానిర్దేశం చేసే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి వొళ్ళజీ సురేష్ మాట్లాడుతూ. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదని, దీని వల్లనే సామాన్యుడికి సైతం సమాన హక్కులు, రక్షణ లభిస్తున్నాయని కొనియాడారు. 1950 జనవరి 26న భారతదేశం పరిపూర్ణ గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందన్నారు.?ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై గోవర్ధన్, ఏపీఎం సుధాకర్, క్లబ్ సభ్యులు బచ్చు కిరణ్ కుమార్, పడాల మురళి,ఎండీ జహంగీర్ పాషా, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా కొడకండ్ల ఎస్సై, ఏవో

**కొడకండ్ల, జనవరి 26 (ప్రజాజ్యోతి) :**



వివిధ శాఖలలో ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉద్యోగుల అవార్డును సోమవారం కొడకండ్ల ఎస్సై చింతారాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ్ రెడ్డిలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ దూలం నవీన్ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# ములుగు జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు కలెక్టరేట్ ఆవరణలో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, అసిస్టెంట్ కలెక్టర్లు,డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహుకరించారు.

# జి.ఎం.ఆర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అధ్యక్షులు గీట్ల సంపత్ రెడ్డి**

**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 26.**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి లోని జి.ఎం.ఆర్ నందనం వెంచర్ లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి వెంచర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గిట్ల సంపత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భరత మాతకు పాలకాయ సమర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి రాచమడుగు లక్ష్మణ్ రావు తో పాటు ,అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రొఫెసర్ వెంకటరత్నం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 26** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఈఎన్టి ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చెలమల్ల వెంకటరత్నం ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ ఉద్యోగిగా డాక్టర్ వెంకటరత్నం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సంకీర్త చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందుకున్న వెంకటరత్నం కు సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది పలువురు అభినందనలు తెలిపారు

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో 294 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట జనవరి 26, ప్రజా జ్యోతి**
వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో సుమారు 294 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్ స్టేడియం, సీసీ రోడ్డుడ డ్రైనేజ్, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సమాచార రెవిన్యూ, గృహ నిర్మాణాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.తొలుత బైక్ ర్యాలీగా వెళ్లి మంత్రి పొంగులేటి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఐనవోలు మండల పరిధిలోని లింగమేరిగూడెం సర్పంచ్ దామెర యాకన్న వార్డు మెంబర్ పెసరు రాజమ్మ నీరటి ఎల్లయ్య మరియు వర్ధన్నపేట టౌన్ 7వ, 8వ వార్డు నుంచి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నుంచి 50 మందిని మాజీ కౌన్సిలర్ పాలకుర్తి సుజాత సారంగపాణి మరియు పాలకుర్తి శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు. అదే విధంగా మీడియా మిత్రులు పక్కా ఇండ్ల కోసం మంత్రి పొంగులేటికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించలేదని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థుల కోసం హాస్టల్ డైట్ చార్జీలను 40 శాతం పెంచడంతో పాటు విద్యార్థినులకు కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని, విద్యా--వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని పేదల కోసం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 20 వేల ఇండ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు వెచ్చించి, ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశామని, వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా ఏప్రిల్?లో రెండో విడతలో కూడా పార్టీలకతీతంగా ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు.రైతులను రాజులను చేస్తామన్న మాటకు కట్టుబడి మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామని, రైతు బంధును రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని, తొమ్మిది నెలల్లో 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి రూ.21 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందని గుర్తు చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించిన మంత్రి, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రక్రియలో 100 శాతం విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందుతున్నాయంటే దానికి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కే దక్కుతుందన్నారు. వర్ధన్నపేటకు మమునూర్ ఎయిర్?పోర్టు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని పేర్కొన్నారు. తాను గతంలో వైద్యురాలిగా పనిచేసిన ఏరియా ఆసుపత్రికి ఇప్పుడు సొంత భవనం నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు -- చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, కొందరు దృతరాష్ట్రుల్ల వర్ధన్నపేటలో అభివృద్ధి జరగలేదు అని మాట్లాడుతున్నారు. గత పాలకులు ఈ నియోజకవర్గం పై సవతి ప్రేమ చూపారు.అన్నా అంటే నేను వున్నా అని అభివృద్ధి పనులు శ్రీను అన్నా ఇచ్చారు. యంగ్ ఇండియా స్కూల్, మున్సిప్ కోర్టు, స్పోర్ట్స్ స్టేడియం లాంటి పనులు శ్రీను అన్నా మంజూరు చేశారు. 11 తండాలను మున్సిపాలిటీ నుండి తీసి వాటిని గ్రామ పంచాయతీలుగా చేస్తాం..సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు కారుకూతలు కూస్తున్నారు. నాటకాల రాయుడు డ్రామాలు చేస్తున్నాడు కేటిఆర్ డ్రామా రావు.డ్రామా రావు ఖబడ్దార్ ఆఫీసు లో డ్రామాలు చేయటం కాదు జనంలో చేయ్. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, టిపిసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, సమ్మెట మహేందర్ గౌడ్, పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల డివిజన్ , గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు
### రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26**
గణపురం మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, గణపురం మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ లు జెండా ఆవిష్కరించగా మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, వివిధ పార్టీ కార్యాలయాల్లో మండల పార్టీ అధ్యక్షులు జెండాలను ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రభుత్వ



ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వివిధ వేషధారణలో ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు అందరినీ అలరించాయి.

## ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన సంగెం ఏఎస్ఐ
### -అభినందనలు తెలిపిన ఎస్సై వంశీకృష్ణ



**సంగెం,జనవరి26(ప్రజాజ్యోతి):**
77వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ కు చెందిన ఏఎస్ఐ ఎం.లక్ష్మి ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద,డీసీపీ ఈస్ట్ జోన్ అంకిత్ ఐపీఎస్ చేతుల మీదుగా తన సేవ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగిందని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ....ఏఎస్ఐ లక్ష్మికి ఉత్తమ సేవలకు గుర్తింపు వచ్చినందుకు దానితోపాటు ఎస్సైగా ప్రమోషన్ వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఏఎస్ఐ కి ఎస్సై తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు
### -గంగాపుత్ర కమిటీ హాల్లో జెండా ఎగురవేసిన మండల అధ్యక్షుడు చంద్రమౌళి(సి.యం)

**సంగెం,జనవరి26(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రంలోని గంగపుత్ర కమిటీ హాల్ ఆవరణలో ఘనంగా 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం) ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా,మండల ప్రధాన కార్యదర్శి ఫైండ్ల శ్యామ్,ప్రధాన కార్యదర్శి గుండేటి పవన్ సాయి,ఉపాధ్యక్షులు బి.కుమారస్వామి,మండల కార్యదర్శి దాసరి కుమారస్వామి,మాజీ సర్పంచ్ రవి,నాలం చంద్రశేఖర్,మాజీ ఉపసర్పంచ్ మండల రాజవీరు,వార్డు మెంబర్స్,బోనాల గోపాల్,ఇమ్మడి బాబు,గండ్రాతి పాణి రమావత్ రమేష్ గొల్లపల్లి శ్రీను వేల్పుల ఎల్లయ్య రమణచారి హనుమకొండ స్వామి సంతోష్ పరికి స్వామి రెడ్డబోయిన సారమ్మ బెజ్జంకి రాజు సతీష్ బాష్పాక అశోక్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
### వేడుకలలో పాల్గొన్న మండల అధికారులు

**ఖానాపూర్/జనవరి: 26(ప్రజా జ్యోతి)**
ఖానాపురం మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ నంగునూరు రమేష్, ఎంపీడీవో వనపర్తి అద్వైత, ఎస్సై రఘుపతి ఆయా కార్యాలయాలలో మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం, దేశంలో పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం హక్కులు కల్పించిదన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడవలసిన అవసరం ప్రతి భారతీయుడి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ శాఖమూరి హరిబాబు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఖానాపూర్ మేజర్ సర్పంచ్ దాసరి రమేష్, అధికారులు, నాయకులు, తదితరులున్నారు.



## బస్వారాజుపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26**



గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామ పంచాయతీలో గణతంత్ర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. రాజ్యాంగ విలువలతో సమగ్ర అభివృద్ధే లక్ష్యమని సర్పంచ్ చింతకుంట్ల సునీత శ్రీనివాస్ అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణ నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బస్వారాజుపల్లి గ్రామ ప్రజలకు సర్పంచ్ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చావుదరి స్వప్న రాజయ్య వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకావిష్కరణ



**వెంకటాపూర్ జనవరి 26 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల జర్నలిస్టు కాలనీ వద్ద 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. రామప్ప జర్నలిస్టు సొసైటి ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి శివ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం అందరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా నడుచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రంగిశెట్టి రాజేందర్, కేతిరి బిక్షపతి, ఆకుల రామకృష్ణ, బానోత్ యోగి, గట్టు ప్రశాంత్, దండేపల్లి సారంగం, సామల విక్రమ్, ఎనగందుల శంకర్, ఆలుగొండ రమేష్ దేశిని వినీల్, మామిండ్ల సంపత్, రవిరాజా రమేష్, మామిడి శెట్టి ధర్మతేజ, కందికొండ అశోక్, పాలంపేట గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలకుర్తిలో 77వ గణతంత్ర దినోత్సవం

**పాలకుర్తి జనవరి 26/ ప్రజా జ్యోతి**



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని సోమవారం ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించిన అనంతరం దేశ స్వతంత్రం కోసం పోరాడి అమరులైన సమరయోధులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. మండలంలోని గణతంత్ర దినోత్సవంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ లో రక్షక బట అధికారి, ప్రభుత్వ ఆసు పత్రిలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో జెండా ఆవిష్కరించారు. మండలంలోని గ్రామ పంచాయితీ కార్యా లయంలో సర్పంచుల ఆధ్వర్యంలో కార్యదర్శులు జెండా ఆవిష్కరించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బిజెపి కార్యాలయంలో ఆయ పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్క రించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య

**కన్నాయిగూడెం జనవరి 26 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య సోమవారం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. అందరికీ 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని ఈరోజు ఎంతోగర్వంగా జరుపుకుంటామని, మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులను, స్వేచ్ఛను, న్యాయాన్ని అందించిందని, మనహక్కులను గుర్తుచేస్తూనే దేశం పట్ల మనకున్న బాధ్యతలను గుర్తుచేస్తుందని అన్నారు. దేశ అభివృద్ధి, ఐక్యతను చాటి చెప్పే రోజని, దేశభక్తికి ప్రజాస్వామ్యానికి ప్రతీకగా మన త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఎగురవేయాలని అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, మన దేశంలో యువశక్తి ఎక్కువగా ఉందని, మనం నిజాయితీగా, బాధ్యతా యుతంగా పనులు చేస్తూ దేశ ప్రగతికి కృషి చేయాలని, అవినీతి రహిత, సామాజిక న్యాయంతో కూడిన బల మైన భారతదేశాన్ని నిర్మిస్తామని, ప్రతిజ్ఞ చేయాలన్నారు.



చివరగా, దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్ను ముకైన రైతులకు, దేశ భవిష్యత్ తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేయాలని, భారతీయులందరికీ మరొక సారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జై హింద్.. భారత్ మాతా కీ జై అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల గళం ప్రజా జ్యోతి

## పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి



**నల్లబెల్లి, జనవరి 26( ప్రజా జ్యోతి):**
ప్రజల పక్షాన నిలుస్తూ, వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో 'ప్రజా జ్యోతి' దినపత్రిక ముందుంటోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి కొనియాడారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల నాయకులతో కలిసి ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. సమాజ హితం కోరే పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలని, క్షేత్రస్థాయిలో వార్తలను నిష్పక్షపాతంగా అందిస్తూ ప్రజా జ్యోతి తన ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు పోషిస్తున్న పాత్రను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నాయకులు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా మునీం దర్, ఎరుకల రవీందర్ పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, జంగిలి మోహన్, మోర్తాల మనోహర్ రావు, మాసం పెల్లి అఖిల్, బత్తిని మల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



**వర్ధన్నపేట జనవరి 26, ప్రజా జ్యోతి**
వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్వర్యంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎర్రబెల్లి ఆ జాతీయ జెండాకు వందనం చేశారు. అంతకుముందు గాంధీజీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం, ప్రజలే పరిపాలించుకునే సమాఖ్య స్ఫూర్తితో, దృఢ, అదృఢమైనదిగా విశిష్టమైన రాజ్యాంగం మనదని అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణమని అన్నారు. అనంతరం ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూర్పు. కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్, మాజీ జడ్పీటీసీ మార్గం. భిక్షపతి, ఇన్చార్జి చింతల. యాదగిరి, పోలపెల్లి. రామ్మూర్తి, సిల్వర్. కుమారస్వామి, తుమ్మల. యకయ్యా, తోటకూర. రాజమణి, ఎండి. అజీమ్, డివిజన్ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్లు, మాజీసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పట్టణ ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లబెల్లి ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మిన్నంటిన గణతంత్ర సంబరాలు

**నల్లబెల్లి, జనవరి 26 ( ప్రజా జ్యోతి ):**
నల్లబెల్లి మండల కేంద్రంలోని ఎస్సార్యెస్పీ కెనాల్ వద్ద సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించి, అక్కడికి చేరుకున్న ప్రజలకు, నాయకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తిని మహేష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, ఇది మన దేశానికి దిశానిర్దేశం చేసే మహాగ్రంథమని కొనియాడారు. అనేకమంది మహానీయుల ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులను పీలుస్తూ, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నాం అని ఆయన గుర్తు చేశారు. దేశభక్తి, ఐక్యత సోదరభావాన్ని ప్రతి భారతీయుడు పెంపొందించు కున్నప్పుడే అమరవీరుల ఆశయాలు నెరవేరుతాయని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల



తిరుపతిరెడ్డి. జిల్లా నాయకులు మాలోతు రమేష్. మండల నాయకులు వైనాల అశోక్. మాలోత్ చరణ్ సింగ్. జిల్లా మునీందర్. ఎరుకల రవీందర్. మోర్తాల మనోహర్ రావు. జంగిలి మోహన్. బత్తిని మల్లయ్య కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. దేశం పట్ల భక్తిని చాటుతూ యువత చేసిన నినాదాలతో కెనాల్ పరిసర ప్రాంతాలు మారుమోగాయి.

# వెంకటాపూర్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెంకటాపూర్ జనవరి 26 (ప్రజాజ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మూడ్ రాజు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గిరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై చల్ల రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పీహెచ్ సీలో డాక్టర్ శ్రీకాంత్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఏఈ,మండల సమాఖ్య కార్యాలయంలో ఏపిఓ ధర్మేందర్,రైతు వేధిక వద్ద ఏఈఓ ప్రియాంక జాతీయ జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు మేడారం డ్యూటీలో ఉండడం వల్ల ఆయా గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ ప్రతినిధులు

### గద్దెల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన

### కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క





**మేడారం/ములుగు జిల్లా ఎస్పీ స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా తాడ్వాయి మండలం ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్?కు చెందిన మావోరి తెగ ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దెల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన హాకా నృత్యాన్ని వారు ప్రదర్శించారు. హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లోభయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది. ఈ నృత్యం మలో ముఖ భావాలు,శరీర చలనలు అత్యంత ప్రభావ వంతంగా ఉంటాయి. తెలంగాణ న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్?,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు. హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా హాకా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు,భాషలు అడ్డు కావని,ప్రపంచంలోఎక్కడైనా ఆదివాసీలు అడవి,ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారన్నారు. ఆదివాసీ జీవన విధానం,విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దెల వద్దకు తీసుకెళ్లి వనదేవతల దర్శనం చేపించారు. సమ్మక్క సారలమ్మ వన దేవతల వైభవం,చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా బంగారం,వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్,ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారుల సమగ్రాభివృద్ధి దిశగా

# తీసుకున్న ముఖ్యమైన అడుగు

### - ములుగు డిడబ్ల్యూఓ తుల రవి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**




పిడజి,ప్రథమ్ వారి ఆట వస్తువులు (టిఎల్ఎం) చిన్నారుల సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకున్న ముఖ్య మైన అడుగు అని ములుగు జిల్లా సంక్షేమ అధికారి(డిడబ్ల్యూఓ) తుల రవి అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామంలోని అంగన్?వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ములుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిన్నారుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చేందుకు సోమవారం పిడజి, ప్రథమ్ వారి ఆట వస్తువులు (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్– టిఎల్ఎం)ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తుల రవి మాట్లాడుతూ..పిడజి,ప్రథమ్ వారి ఆట వస్తువులు(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ – టిఎల్ఎం) అందించడం చాలా మంచి విషయమని అన్నారు. ఈ ఆట వస్తువులు పాఠ్యప్రణాళికలకు అకనుగుణంగా ఉండి,పిల్లల మేథో,శారీరక, సామాజిక అభివృద్ధికి సహాయ పడతాయని తెలిపారు. ఆటల ద్వారా నేర్చుకునే విధానం పిల్లలలో సమగ్రాభివృద్ధిని పెంపొందించడానికి అంగన్?వాడీ టీచర్ల బోధనను మరింత సమర్థ వంతంగా నిర్వహించేందుకు సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గై రుద్రమదేవి అశోక్, డిడబ్ల్యూఓ తుల రవి,సిడిపిఓ కూచన శిరీష,సూపర్వైజర్లు కళావతి,అనంతలక్ష్మి,రమాదేవి, ప్రథమ్ మేనేజర్ లలిత,కో ఆర్డినేటర్ నాగేశ్వరరావు,ఉప సర్పంచ్ పటేటి నరేష్ రెడ్డి,వార్డ్ మెంబర్లు, నర్సాపూర్ అంగన్వాడీ టీచర్లు శోభారాణి,వసంత, గర్భిణీలు,బాలింతలు,పిల్లలు నర్సాపూర్ సెక్టార్ లోని అంగన్?వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మద్ది మేడారం జాతరకు రావాలని ఎమ్మెల్యే దొంతికి ఆహ్వానం



**నల్లబెల్లి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**
నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మద్ది మేడారం జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో, జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. జాతర నిర్వహణ కమిటీ, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి జాతర విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్ మాట్లాడుతూ. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో తాగునీరు, క్యూలైన్లు, విద్యుత్ దీపాల వంటి అన్ని వసతులను ప్రభుత్వం. ట్రస్ట్ బోర్డు సంయుక్తంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘు, మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి. నల్లగొండ సుధాకర్, ఉరటి సాయిరాజ్, ముసుకు రఘు, రాజారెడ్డి, ఏడాకుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రాల్లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### విద్యార్థులకు టై షూస్ బెల్ట్ లు పంపినీ

**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి**



జిల్లా రాయపర్తి మండలంలోని మొరిపిరాల , కాట్ర పెల్లి గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మొరిపిరాల సర్పంచ్ పెద్ద గొని నాగరాజు, రాపాక పద్మ లు పాల్గొని జాతీయ జెండా పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన అంగన్వాడి కేంద్రం విద్యార్థులకు ప్రైజు లు షూస్ టై బెల్ట్ లు 20 మంది కి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగరాజు, రాపాక పద్మ, ఉప సర్పంచ్ మధు, గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు యాకుబి పద్మ హెల్పర్ సైదమా తదితరులు పాల్గొన్నారు..

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు



**లింగాల గణపురం, జనవరి, 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుందారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్, గాంధీ,భగత్ సింగ్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులంతా గొప్ప స్థానాలకు చేరుకోవాలనిఆకాంక్షించారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల యొక్క సమగ్ర అభివృద్ధితో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని, గ్రామంలోని ఐడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని పేర్కొన్నారు. తదనంతరం ఆటలు సాంస్కృతిక పోటీల్లోని విజేతలకు సుమారు 13 వేల రూపాయల విలువైన మెమెంటోలు సర్పంచ్ కూకట్ల రాజు స్వయంగా విద్యార్థులకు అందించారు గత సంవత్సరం ఎస్ఎస్సి టాపర్ ఈ అక్షయ 526/600 మార్కులు సాధించగా,పాఠశాలలో పనిచేయుచున్న తెలుగు ఉపాధ్యాయులు వి.శ్రీనివాసచారి వారి నాన్న కీర్తిశేషులు వెంకటాచారి జ్ఞాపకార్థం ఐదు వేల రూపాయలు నగదు బహుమతి, గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వీరస్వామి ఒక వెయ్యి రూపాయల నగదు బహుమతి అందించారు ఇటీవల దక్షిణ భారతదేశ స్థాయి సైన్స్ ఫెయిర్ లో టీచర్ ఎగ్జిబిట్ ప్రదర్శనలు ప్రత్యేక బహుమతి పొందిన పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బండోజు శ్రీనివాస చారి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలమాకుల రవి ఏపిపిసి చైర్పర్సన్ కొంగరి సుమలత ,గ్రామ పెద్దలు వంగ నాగరాజు, దారం అశోక్ ,చిర్ర వీరస్వామి వార్డ్ మెంబర్స్ బైరి శ్రీకాంత్ , మర్రిపల్లి సంధ్య, అస్లాం పాషా, సజ్జన ఉదయ్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, వెంకటేశ్వర్లు రజిత, కృష్ణవేణి, రమాదేవి, శ్రీమతి సుధారాణి, రజిని, బి రాములు, వి శ్రీనివాస చారి సిబ్బంది సిద్ధార్థ, హుస్సేన్, సుగుణమ్మ పాల్గొన్నారు

# బీజేపీకి మాజీ ఎమ్మెల్యే రాజీనామా..

### త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్న ఆరూరి రమేష్



**వర్ధన్నపేట, జనవరి 26 ప్రజాజ్యోతి** మున్సిపాలిటీ ఎన్నికల వేళ వరంగల్ జిల్లాలో బీజేపీకి భారీ షాక్ తగులబోతోంది. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. తన సొంత ఇంటి పార్టీ అయిన బీ ఆర్ ఎస్ పార్టీ పెద్దల ఆహ్వానం మేరకు త్వరలో గులాబీ గూటికి తిరిగి చేరనున్నట్లు తన రాజీనామా లేఖలో స్పష్టం చేశారు. ఇంతకాలం తనకు సహకరించిన బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తన కార్యకర్తలు, అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో బీ ఆర్ ఎస్ లో చేరనున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

**ఎంపీ ఎన్నికల వేళ హైడ్రామా..**

లోక్ సభ ఎన్నికల వేళ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీ ఆర్ ఎస్ నుంచి బీజేపీ లో చేరే సమయంలో హైడ్రామా నడిచింది. 2023శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా బీ ఆర్ ఎస్ నుంచి పోటీ చేసిన ఆరూరి రమేష్ కాంగ్రెస్ అభ్యర్థి కే ఆర్ నాగరాజు చేతిలో అనూహ్యంగా ఓడిపోయారు. అనంతరం 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ ఆశించిన ఆయనకు ఆ పార్టీ టికెట్ దక్కదని తెలిసి బీజేపీ లో చేరాలని నిర్ణయించుకున్నారు. బీ ఆర్ ఎస్ పెద్దలకు తెలియడంతో గులాబీ పెద్దలు ఆరూరిని బుజ్జగించారు. అయినా ఆయన బీజేపీలో చేరి ఆ పార్టీ నుంచి వరంగల్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేసి ఓటమి చెందారు. కాగా గతంలో రెండుసార్లు వర్ధన్నపేటఎమ్మెల్యే గా భారీమెజారిటీతో 2014, 2019లో ఆరూరి రమేష్ గెలుపొందారు. ఆయన తిరిగి బీ ఆర్ ఎస్ లో చేరుతుండడంతో నియోజకవర్గం లో బీ ఆర్ ఎస్ పుంజుకునే అవకాశముందని గులాబీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. కాగా ఇటీవల ఆరూరి రమేష్ బీ ఆర్ ఎస్ పెద్ద నాయకులను కలిసినట్లు తెలుస్తోంది.

# నల్లబెల్లిలో మిన్నంటిన గణతంత్ర సంబరాలు

### ఘనంగా పతాకావిష్కరణలు రాజ్యాంగ స్ఫూర్తిని చాటుదామని పిలుపు



**నల్లబెల్లి, జనవరి 26 (ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. దేశభక్తి గీతాల ఆలాపనలు, జాతీయ పతాక వందనాలతో మండల కేంద్రం పరిసరాలు పులకించాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బ్యాంకులు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ఆవిష్కరించారు. తహసిల్దార్ ముప్పు కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై గోవర్ధన్ పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పౌరుడి సహకారం అవసరమని పేర్కొన్నారు.?ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి తమ సిబ్బందితో కలిసి జెండా ఎగురవేశారు.?విద్యా సంస్థలు. అంగన్వాడీ కేంద్రంలో రామంచ ధనలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులతో కలిసి వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల దేశభక్తి ప్రసంగాలు అలరించాయి.ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ యూనియన్లు, యూత్ క్లబ్?ల ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయహో భారత్ అంటూ నినదించారు. వేడుకల అనంతరం ప్రతిచోటా మిఠాయిలు పంపిణీ చేశారు.

### జాతరలో ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా

# తుడుం దెబ్బ వాలెంటర్స్ రక్షణగా ఉండాలి

### మంత్రి ధనసరి అనసూయా డాక్టర్ సీతక్క



**ఏటూర్ నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి** జాతర లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తుడుం దెబ్బ వాలెంటర్స్ రక్షణగా ఉండాలనీ మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క అన్నారు. మేడారం ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో సోమవారం మేడారం జాతరలో తుడుం దెబ్బ వాలెంటర్స్ టీ షర్ట్స్. మంత్రి సీతక్క ,,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,పూజారులు, తుడుం దెబ్బ నాయకులు అధికారులు ఆధ్వర్యంలో ఆవిష్కరించి టీ షర్టు పంపిణీ చేయడం జరిగింది. మేడారం జాతర సందర్భంగా జాతరలో ఆదివాసీ తుడుం దెబ్బ సంఘం వారి ఆధ్వర్యంలో వారు వాలెంటర్ గా ఉండడం జరుగుతుంది వారికి జాతర ప్రత్యేక టీ షర్ట్స్ అందించడం జరిగిందని మంత్రి సీతక్క వారికి జాతరలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా సక్రమంగా రక్షణగా ఉండాలని ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులకు వాలంటీర్స్ కి మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ,ఐటిడిఏ పీఓ చిత్రా మిశ్రా గారు ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి , పూజారులు తుడుం దెబ్బ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురావేసి మండల ప్రజలకు ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ పాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు బందెల బాలరాజ్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ ముఖ్య నాయకులు చందు మల్లేష్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, పనికర మల్లయ్య, ఎండీ అక్బర్, గుడ్ల గురునాథం, చందు సతీష్,చిలువేరు సాయి పెద్దగోని జీవన్, ఐత జంపి ఐత రవి, చందు లక్ష్మను, ఎండీ యకూబ్, గుండె రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

**ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**భారత దేశ ప్రజలందరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా,ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా ముందుకు సాగాలి**

**భారత దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**



**ఏటూర్ నాగారం జనవరి 26 ప్రజా జ్యోతి**
ఘనంగా 77 వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఽ మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ.భారత రాజ్యాంగ అమల్లోకి వచ్చిన శుభదినం, భారతదేశ సర్వసత్తాక, సౌమ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగ దేశంగా ఏర్పడిన సుదినాన్ని వర్ణిస్తూ, భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా,ప్రజాస్వామ్య పరిరక్షణ ద్యేయంగా ముందుకు సాధన ఆకాంక్షిస్తూ. దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ జాతీయ జెండాను ఆవిష్కరణ చేపట్టి, జాతీయ గీతాన్ని ఆలపించిన్నారు. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,జిల్లా నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్,జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,మండల ఉపాధ్యక్షులు ఈసం నర్సయ్య,మాజీ జడ్పీటీసీ ఎండీ వలియాభి-సలీం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్యమండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం,,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండీ గౌస్,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,సర్పంచులు దేవులపల్లి విజయ్ కుమార్,కావిరి అర్జున్, గద్దల నవీన్, ఈసం జనార్దన్, అట్టం రాంబాబు, ఆలం నాగార్జున్, రాందేని రాజు,పలక చిన్నన్న,జబ్బ సరోజన,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధికా,మండల మహిళా కోర్డినేటర్ కర్ల అరుణ,మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గికూరు భాగ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్,వార్డ్ మెంబెర్ ఉమ్మగాని రమేష్,మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్,టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు,ఉపసర్పంచ్ వంగపండ్ల రవి, పడిదల హన్మంత్,కె రంజిత్,వెలగందుల మాధవ్,మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్,వార్డ్ మెంబెర్ నగవత్ కిరణ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి,శివాలయం డైరెక్టర్ దుర్గం కొమరయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సిరాజ్, గంపల శివ, ముతేష్, చిప్ప అశోక్, గోపాల్, కొండాయి రమేష్, వేలగందుల మాధవ్,గ్రామ అధ్యక్షులు కుక్కల రాములు,కందుకూరి రతన్,సర్వ సాయి, సర్దార్, ముతేష్, జిమిడా కళ్యాణ్,ముజామిల్,సయ్యద్ ముస్తఫా, వాసం రాంబాబు, తిప్పనాపెల్కి రవీందర్, గాయాజ్, ఖలీల్, వావిలాల సంబశివరావు, చేరాలు, చామర్తి కిషోర్, ఎండీ అక్బర్,ఖయ్యుమ్, పాగ నాగరాజు, వావిలాల సుదర్శన్, గడ్డం మహేష్,డబ్బాకట్ల సత్యనారాయణ,చోటు, అలీ రాఘవయ్య, పాపారావు, మహేందర్, కమలమ్మ, నీలం శ్రీనివాస్, మొగులాన్, ధనలక్ష్మి, ఉపసర్పంచ్ వావిలాల నర్సింగరావు, సోడిది బక్కయ్య, వెంకటేష్, నారాయణ, ప్రశాంత్, బిక్షపతి, అమృత, గౌరమ్మ, సమ్మక్క, లక్ష్మీదేవి, చిలక, సరిత, శంకర్, వెంకన్న,చిక్కుల విజయ్, మహిళలు ఎంపెల్లి అరుణ, వార్డ్ మెంబెర్ బంటు ఉదయ, బంబోతుల మంజుల, మాదరి లక్ష్మి, డొంగిరి సుశీల, కాంపెల్లి భాగ్య, అరుణ, మానస, అనిల్ పాల్గొన్నారు.

# త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నల్లబెల్లి, జనవరి 26 ( ప్రజా జ్యోతి):**
దేశ స్వాతంత్ర్య సిద్ధికై ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగఫలం నేటి స్వేచ్ఛా వాయువులని, వారి పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశాన్ని హక్కుల సాధన దిశగా నడిపించడంలో భారత రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందన్నారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించి భారతీయులకు గొప్ప ఆయుధాన్ని అందించారని కొనియాడారు. నేడు అనేక దేశాలు



మన రాజ్యాంగంలోని అంశాలను స్ఫూర్తిగా తీసుకుని పాలన సాగించడం భారతీయులందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేడ్కర్ వంటి మహనీయులు కలలుగన్న సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆలోచనా విధానంతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, మండల పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ (గ్రాూజూ) చైర్మన్, మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు నల్లబెల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను దిగ్విజయం చేశారు.

# విద్యకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న మణికంఠ ఫౌండేషన్



**చిట్యాల (ప్రజాజ్యోతి )జనవరి 26,**
మండలంలోనికొత్తపల్లి (ఎస్?ఎం) గ్రామంలో మణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసారు. విద్యార్థులను ఉత్తమ భవిష్యత్తు వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అరెల్లి మణికంఠ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తున్న సేవలను గుర్తించిన పాఠశాల ఉపాధ్యాయులు అరెల్లి మణికంఠ గౌడ్?ను ఘనంగా సన్మానించారు. విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎలగొండ తిరుపతి కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ముక్కెర మొగిలి గౌడ్ ధూత్?పల్లి గౌడ సంగం పెరుమండ్ల రామనాకర్ వార్డ్ సభ్యుడు కొత్తపల్లి మార్కాపురి శివప్రసాద్ వార్డ్ సభ్యుడు, కొత్తపల్లి గోస్కుల మహేష్ ఉపసర్పంచ్ జె. రాజేందర్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేసారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు టి. ఇంద్ర, ఎం. రాజమ్మ, ఎన్. విలాసరాణి బండారి సుశీలతో పాటు పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మణికంఠ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# శారద విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..





**పరకాల జనవరి 26 ప్రజాజ్యోతి**
పరకాల పట్టణంలోని శారద విద్యాలయం హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు గంద్ర ఉమాదేవి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్క సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మన దేశం 1950 జనవరి 26న రిపబ్లిక్ అవతరించిందన్నారు భారత రాజ్యాంగం గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. దేశంలోని పౌరులందరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు నేటి బాలలే రేపటి పౌరులని కష్టపడి విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి పట్టుదల విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి పంపించేలా తమ నృత్యాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుజిని, నిరోష రజిత రజిని మంజుల నాగరాజు ప్రశాంత్ తాజుద్దీన్ శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి ప్రతి పౌరుడి బాధ్యత

### జాతీయ జెండాను ఆవిష్కరణలో ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట,జనవరి 26, ప్రజా జ్యోతి

వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మన దేశానికి దిశానిర్దేశం చేసే మహాగ్రంథమని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలు భారతదేశ బలమని అన్నారు. స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని గుర్తు చేశారు.అనంతరం క్యాంప్ కార్యాలయం లోని మేరు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని, ముఖ్యంగా యువత విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులతో పాటు విధులను కూడా ప్రతి ఒక్కరూ నిజాయితీగా నిర్వర్తించాలని సూచించారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేరేలా ప్రజాప్రతినిధులుగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. జాతీయ జెండా మన గౌరవం, దేశ ఆత్మగౌరవానికి ప్రతీక అని, దాన్ని గౌరవించడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని అన్నారు. ఐక్యతతో ముందుకు సాగితే భారతదేశం మరింత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని ఆయన పేర్కొన్నారు. చివరిగా, దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, భారతదేశం అభివృద్ధి, శాంతి, సౌభ్రాతృత్వాలతో ప్రపంచంలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..






హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 26, ప్రజాజ్యోతి

77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు హనుమకొండలో సోమవారం ఘనంగా జరిగాయి. హనుమకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ జిల్లాకు సంబంధించిన ప్రగతి నివేదికపై జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధులను పూలమాలలు, శాలువాలతో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. విధుల్లో ఉత్తమ సేవలకు గాను వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సామాజిక సేవలు అందించిన పలువురికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. డి ఆర్ డి ఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య, టెస్కో, హౌజింగ్, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్ లో స్టాల్స్ ను ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత తిలకించారు. ఆయా స్టాల్స్ లో ఏర్పాటు చేసిన వస్తువులను గురించి సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అదేవిదంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో త్రివర్ణ పతాకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆవిష్కరించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వైవి. గణేష్, జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సన్నాహక సమావేశం



పరకాల జనవరి 26 ప్రజాజ్యోతి

పరకాల పట్టణములో ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో 15 ఫిబ్రవరి 2026 ఆదివారము రోజున అత్యంత ప్రతిష్ఠాత్మకముగా మహాశివరాత్రి మహోత్సవములు నిర్వహించనున్నారు. సుమారు 50 సంవత్సరముల తరువాత "మహా రథోత్సవము" ఎంతో వైభవంగా నిర్వహించనున్నారు. అందుకుగాను పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో మహాశివరాత్రి మహోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో పరకాల ఆర్డీవో నారాయణ, ఎమ్మార్వో విజయ లక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ కమిటీ ఛైర్మన్, కొలుగూరి రాజేశ్వర్ రావు, డా. సరోజన సత్యనారాయణ, కందుకూరి శ్రీధర్, తోట రవి, నవీన్, సావులారామ్, సంధ్య సత్యనారాయణ గార్లు ధర్మకర్తలు వంశానుగత అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, ఈఓ వెంకటయ్య పాల్గొన్నారు.

## రాసమల్ల కృష్ణకి ఉత్తమ రేడియోగ్రాఫర్ గా అవార్డు



పరకాల జనవరి 26 ప్రజాజ్యోతి..

ప్రభుత్వం నిర్వహించినటువంటి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించినటువంటి రేడియోగ్రాఫర్ రాసమల్ల కృష్ణని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఉన్నతఅధికారులు అవార్డులు ఇచ్చి ఘనంగా సన్మానించారు. పేదల పట్ల చూపిస్తున్న ప్రేమను వారి సేవలను గుర్తించి అవార్డును అందుకోవడం చాలా ఆనందదాయకంగా ఉంది. ఇలాగే నిర్విరామంగా, నిరంతరం పని చెస్తానని నావంతు సహాయసహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, ఈ అవార్డును అందుకోవడం ఎంతో సంతోషించాల్సినటువంటి అంశమని తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం



పరకాల జనవరి 26 ప్రజాజ్యోతి

77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో శక్తి స్థల్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ జాతీయ పతాక ఆవిష్కరణ ఆవిష్కరించగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్, భరతమాత చిత్రపటానికి పూలమాల సమర్పించారు. కాచం గురు ప్రసాద్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి ఎర్రబెల్లి రామన్న, మాజీ కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బండి రవి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మార్త రాజభద్రయ్య, చందుపట్ల రాజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, బిజెపి నాయకులు మేకల రాజా వీరు, మారేడుగొండ భాస్కరాచారి, దంచనాదుల సత్యనారాయణ, చందుపట్ల చిన్న జంగారెడ్డి, వెనిశెట్టి శారద, కుంటమల్ల గణేష్, మార్త బిక్షపతి, కానుగుల గోపీనాథ్, దంచనాధుల కిరణ్, వేముల ఆంజనేయులు, బూత్ అధ్యక్షులు మరాటీ నర్సింగరావు, ఆకుల శ్రీధర్, ఉడుత చిరంజీవి, ముత్యాల దేవేందర్, ఒంటేరు వీరేష్, పల్లబోయిన భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం పాఠశాల యాజమాన్యం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులచే జాతీయ గీతాన్ని ఆలపించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం విద్యార్థులకు జనవరి 26 సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య వార్డు సభ్యులు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు స్వీట్లు పండ్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ గీతాలను పాటలు పాడి డ్యాన్సులు చేశారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు 77 వ గణతంత్ర దినోత్సవం గురించి ఎందరో త్యాగాల ఫలితమే మనం సాధించి అనుభవిస్తున్నామని వివరించారు ఎందరో మహనీయులు త్యాగ ఫలితమే అని అన్నారు విద్యార్థినీ విద్యార్థులు మంచిగా చదువుకొని విద్యావంతులై ఉన్నత స్థాయికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య, ఉప సర్పంచ్ గొడిశాల రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్జేపెల్లి శ్రీనివాస్,వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థినీ విద్యార్థులు స్థానిక నేతలు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కందిబండలో ఆటల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

**ఆత్మకూరు, జనవరి 26 (ప్రజాజ్యోతి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కందిబండ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రం ఆవరణలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి పిల్లల తల్లులకు బహుమతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కందిబండ వార్డు మెంబర్ ఆర్షం రజిని సతీష్ తమ తండ్రి కీ.శే. అర్షం కొమురయ్య జ్ఞాపకార్థంగా సుమారు రూ.5,000 విలువైన బహుమతులను డొనేషన్?గా అందజేశారు. ఈ బహుమతులను స్థానిక గ్రామ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ కిన్నర ప్రేమ్?చంద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అనురాధ, టీచర్ కుమారస్వామి, అంగన్వాడి టీచర్ సుమలత విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఆర్షం సతీష్ కుమార్, ప్రగతి యూత్




అధ్యక్షులు ఆర్షం బాబు పాల్గొనగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వల్బాపూర్ గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ పోనగంటి శ్వేత శ్రీనివాస్



**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనగంటి శ్వేత శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, భారతదేశ రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదం పొందినప్పటికీ 1950 జనవరి 26న అమల్లోకి వచ్చి ప్రజాతంత్ర పరిపాలనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం జనవరి 26న దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఈరోజు వరకి 77 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తుచేసే మహత్తర దినమే గణతంత్ర దినోత్సవమని పేర్కొంటూ, స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ పండుగను ఐక్యతతో జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబాల అనిల్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

## గొర్రెలు, మేకల పెంపకందార్ల సంక్షేమమే లక్ష్యం

**నెక్కొండ జనవరి 26(ప్రజా జ్యోతి):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గొర్రెలు, మేకల



పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్ష కార్యదర్శులు కోరే యాదగిరి, బోళ్ల భూపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘం సభ్యుల హక్కుల సాధన కోసం మరియు వారి అభివృద్ధి కోసం కమిటీ నిరంతరం పోరాడుతుందని, ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవ్వ బిక్షపతి మరియు మార్కెట్ డైరెక్టర్ బొమ్మనబోయిన రమేష్ పాల్గొని సంఘం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు బోళ్ల చంద్రమౌళి, బోల్లబోయిన వీరస్వామి, బుదుగొండ కుమార్, గద్దాల సతీష్, కాశపోయిన కుమార్, ఐలయ్య, కొమురయ్య తదితర ముఖ్య నేతలు పాల్గొని క్యాలెండర్ ను విడుదల చేశారు.

# నెక్కొండ మాంటిసోరి స్కూల్‌లో అలరించిన దేశభక్తి

## చిన్నారుల వేషధారణ అమోఘం

**నెక్కొండ జనవరి 26 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని మాంటిసోరి హై స్కూల్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి.



పాఠశాల ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు భారత స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో మెరిసిపోయారు.చేతిలో కత్తి పట్టిన ఝాన్సీ లక్ష్మీబాయి, సాత్వికానికి ప్రతీకగా మహాత్మా గాంధీ, గంభీరంగా సుభాష్ చంద్రబోస్, మరియు భారతమాత వేషధారణల్లో చిన్నారులు స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను కళ్లకు కట్టారు.హిందూ, ముస్లిం, సిక్కు మతాల ప్రతినిధులుగా చిన్నారులు ముస్తాబై 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారతీయ సంస్కృతిని చాటిచెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా మన దేశ చరిత్ర, సంస్కృతి మరియు సాంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులను, స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అంజన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, ట్రెజరీ డాక్టర్ ఆనంద్ రావు,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో మువ్వన్నెల జెండా రెపరెపలు

**రాయపర్తి జనవరి 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల




కేంద్రం తోపాటు 40 గ్రామపంచాయతీలలో యువకులు అధికారులు వర్తక వాణిజ్య వేత్తలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శ్రీనివాస్ తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో కిషన్, పోలీస్ స్టేషన్ లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పశు వైద్యశాలలో, ప్రాథమిక ప్రాథమికోన్నత, పాటశాలలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా త్రివర్ణ పతాకం జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన పలువురు స్వతంత్ర యోధులను స్మరించుకున్నారు. పాఠశాలల్లో క్రీడా పోటీలను నిర్వహించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను కూడా అందించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

## సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ సోమవారం రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన ఆఫీసులో రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2026 క్యాలెండర్ను పులి రమేష్ ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా తెలంగాణ రైతు రక్షణ సమితి క్యాలెండర్లను ఆవిష్కరించారు. సీఐ, ఎస్ఐ, మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారానికి విశేషంగా తమ వంతు కృషి చేస్తున్న తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులను సిఐ,ఎస్ఐ అభినందించారు. రైతుల పట్ల ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులతో వినయపూర్వకంగా ముచ్చటించి భాస్కర్ ను




కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షులు హింగే రవీందర్, అంబీర్ శ్రీనివాస్, కందుకూరి రాజన్న, శ్రీరామోజు సతీష్ చారి, నల్ల రాజిరెడ్డి, ఆర్టీసీ డ్రైవర్ గూడెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి) :**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిజెపి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్ అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగ విలువలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గుర్తుచేసే మహత్తర దినమని పేర్కొన్నారు. స్వేచ్ఛ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేస్తూ కుల మతాలకు అతీతంగా నా దేశం నా బాధ్యత అన్నట్లుగా అందరూ ఘనంగా 26 జనవరిని జరుపుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్,




మండల సీనియర్ నాయకులు మోర్చా అధ్యక్షుడు మండల ఉపాధ్యక్షులు బిజేవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై చేరిక

**నెక్కొండ, జనవరి 26 (ప్రజా జ్యోతి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన, అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, నియోజకవర్గ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో గరికపాటి కృష్ణ రావు, రావుల భాస్కర్ రెడ్డి, దుగ్గి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రావు, మల్లంపాటి సంజీవ రెడ్డి, మువ్వా పిచ్చి రెడ్డి, రాపాక శ్రీనివాస్, తంగిరాల మోహన్ రెడ్డి, దుగ్గి రమణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బేతేల్లి మహేష్, ఇదునూరి శ్రీనాద్, మోడమ్ రాజు, వజ్రాల లింగారెడ్డి, ఇదునూరి రామచంద్రర్, బికిరెడ్డి శేషి రెడ్డి, మాలోత్ వీరన్న, గణేష్, రవి, రాజేష్, మాలోత్ రవి, ఇండ్ల కిషోర్, ఇదునూరి కృష్ణ, రామరాపు లక్ష్మి నారాయణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి, బొమ్మెర బోయిన రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీపాల్ రెడ్డి, పాపిరెడ్డి, కొణిజేటి బిక్షపతి, చల్లా రగోత్తం రెడ్డి, డాక్టర్ వజ్రాల వెంకట్ రెడ్డి, మువ్వా వెంకటేష్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి, కుమారస్వామి, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, మహమ్మద్ అన్వర్, కక్కెర్ల నాగయ్య, నంగునూరి భాస్కర్ రావు, వనం యాకంతం, కొత్తకొండ గణేష్, విద్యాసాగర్, వార్డు సభ్యులు మెరుగు విజయ్, రావుల మధుకర్ రెడ్డి, చల్లా విష్ణు, మహమ్మద్ అమీర్, ముద్రబోయిన శ్రీకాంత్, రామారపు రాము, గట్ల వరుణ్, బానోత్ శ్రీకాంత్, బోడ జీవన్, పోరండ్ల శ్రీనివాస్, నాదెండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే గ్రామ సభ

**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి :**
నూతనంగా ఎన్నికైన గ్రామ వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే గ్రామసభ నిర్వహించి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని మండలంలోని నేరేడుపల్లి గ్రామపంచాయతీ ఐదవ వార్డ్ మెంబర్ పోరండ్ల చరణ్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగిన గ్రామసభకు మమ్మల్ని ముగ్గురిని పిలవకుండానే గ్రామ సభ నిర్వహించి మానసిక బాధకు గురి చేసినట్లు తెలిపారు. నియంతల వ్యవహరిస్తూ మమ్మల్ని పిలవకుండా వ్యవహరించడం సరైన ది కాదని అన్నారు. అధికారులు స్పందించి మిగతా వార్డు సభ్యులను అవమానపరచకుండా ప్రతి గ్రామ సభకు పిలిచి గౌరవాన్ని అందించాలని కోరారు. లి కార్యదర్శి రాధిక ను వివరణ కోరగా మినిట్స్ బుక్ లో అందరి పేర్లు రాసి సంతకాలు పెట్టించుకుని రా అని సిబ్బందికి చెప్పినట్లు తెలిపారు. గ్రామసభ జరగబోయే ముందు కూడా మైకులో అనౌన్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అంతేకానీ ఎవరిని కించపరిచే విధంగా వ్యవహరించలేదని తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి :**
మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప మహనీయులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శాయంపేట సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల గౌరవప్రదంగా ఉండాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ప్రపంచ దేశాలు రాష్ట్రాలు మన రాజ్యాంగాన్ని అనుసరిస్తున్నాయని అన్నారు.

# పాఠశాలలో గణతంత్ర వేడుకలు




**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి :**
మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ బహుమతుల అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజబాబు సదానందం పద్మ సత్య ప్రసాద్ రాము వంశీధర్ శ్రీనివాస్ రాజిరెడ్డి రాజేష్ శర్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల,మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

**-అసమానతలు లేని భారత నిర్మాణమే లక్ష్యం- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**హసన్‌పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** దేశంలో కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న శక్తులకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, అసమానతలు లేని నవ భారతాన్ని నిర్మించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాల్లోనే అత్యుత్తమమైన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హనుమకొండ జిల్లా హసన్?పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ హనుమకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్, చుంచు నరేష్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అనేక ప్రాంతాల్లో బాబాసాహెబ్ చిత్రపటాన్ని జెండా గద్దెల వద్ద ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి, గణతంత్ర దినోత్సవానికి మధ్య తేడా తెలియని పరిస్థితులు కొనసాగడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని బోధిస్తుంటే పాలకులు మాత్రం కుల, మత విభేదాలను రెచ్చగొట్టి



జాతి ఐక్యతకు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని పాలకులకు, ప్రజలకు, విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రభుత్వాలు ప్రణాళికబద్ధమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత అంబేద్కర్ వాది, హసన్?పర్తి సహకార సంఘం మాజీ డైరెక్టర్ చుంచు విజేందర్, నాయకులు సందేల స్వామి, సిహెచ్ రవి, ఎలియా, ప్రభాకర్, మల్లయ్య, రాజయ్య, కుమార్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుల హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఆవరణంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా

**జాతీయ జెండా ఆవిష్కరించిన గౌడ సంగం అధ్యక్షుడు రావుల ఇస్తారు గౌడ్**

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం జీలుగుల గ్రామంలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఆవరణంలో గౌడ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గౌడ సంగం అధ్యక్షుడు రావుల ఇస్తారు గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సమన్యాయం అనే రాజ్యాంగ విలువలను గణతంత్ర దినోత్సవం గుర్తు చేస్తుందని అన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి రావడంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించిన విషయాన్ని గుర్తు చేశారు ఈ చరిత్ర ఆత్మక దినాన్ని స్మరించుకుంటూ ప్రతిఏటా గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అత్యంత ఉత్సాహంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రావుల ఇస్తారు గౌడ్, ఉపాధ్యక్షుడు ఇలా సాగరం సంపత్ గౌడ్, క్యాషియర్ రావుల తిరుపతి గౌడ్, కార్యవర్గ సభ్యులు పల్లె శ్రీనివాస్ గౌడ్, రావుల రాజు గౌడ్, రావుల వీరయ్య గౌడ్, రావుల సదానందం




గౌడ్, పబ్బు వెంకట్రాజ్ గౌడ్, రావుల రామచంద్రం గౌడ్, రావుల రవీందర్ గౌడ్, రేణుక ఎల్లమ్మ గుడి మాజీ చైర్మన్ పల్లె రాజయ్య గౌడ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు




**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర హాస్టల్లో సోమవారం 77వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రేవతి జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన జాతీయ గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 1950 జనవరి 26న భారతదేశ స్వాతంత్ర ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించిన సందర్భంగా ఈ రోజున పండుగ వాతావరణం జరుపుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ సభ సభ్యుల కృషి అభినందనీయమని ప్రతి భారతీయుడికి సమాన హక్కులు స్వేచ్ఛ సమానత్వం కల్పించే గొప్ప రాజ్యాంగం మనదని కొనియాడారు. స్వాతంత్ర్య సాధనలో ప్రాణ త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మండల గౌడ సంఘం అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ**



**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను సోమవారం మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో ఎల్కతుర్తి కల్లుగీత కార్మిక సంఘ మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన మండల గౌడ సంఘ నాయకులు కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియాలు తక్షణమే చెల్లించి, గీత వృత్తికి ఆధునీకరణత చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు దూలం ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు గొడిశాల రాజేష్ గౌడ్, క్యాషియర్ శ్రీపతి సదానందం, గౌడ సంఘం డైరెక్టర్ గొడిశాల సుమన్ గౌడ్, కందాల మొగిలి, విక్రమ్ గౌడ్, జనగాని సురేష్, జనగాని రాజు, జనగాని ప్రవీణ్, శ్రీపతి బిక్షపతి, గోడిశాల సమ్మయ్య(బక్క) కొత్తకొండ కుమారస్వామి, విజయ్, రాజ్ కుమార్ చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐ ఆఫీసులో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా

**జాతీయ జెండా ఆవిష్కరించిన సీఐ పులి రమేష్**

**ఎల్కతుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సీఐ ఆఫీసులో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సోమవారం మనం ఎంతో గర్వంగా గౌరవంగా జరుపుకుంటున్న 77 వ గణతంత్ర జెండా ఆవిష్కరణ కార్యక్రమం మన దేశ స్వతంత్రానికి రాజ్యాంగ విలువలకు ప్రత్యేక పథకం మనకు త్యాగం ధైర్యం కర్తవ్య నిబంధన గుర్తుచేస్తుంది దేశ స్వతంత్ర కోసం ఎందరో మహానుభావులు తన ప్రాణాలను అర్పించారు వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాము వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మన ముఖ్యంగా పోలీస్ విభాగానికి అది మరింత గొప్ప బాధ్యత పోలీస్ అనేది కేవలం చట్టం అమలు చేసే శాఖ మాత్రమే కాదు ప్రజల రక్షణే మా ధ్యేయం న్యాయమే మా లక్ష్యం సేవే మా స్వభావం ప్రజలలో నమ్మకం పెంపొందిస్తూ చట్ట పరిరక్షణ నిష్పక్షపాతంగా నిజాయితీగా పని చేయాల్సిన బాధ్యత మాపై ఉంది సమాజంలో శాంతిభద్రతలు మన సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు వారి సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నారు మనకు ఒక సంకల్పాన్ని గుర్తుచేస్తుంది మన వీధుల్లో మరింత నిబద్ధతతో ప్రజలకు మరింత దగ్గరగా దేశానికి గర్వకారణంగా పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మీడియా మిత్రులు మరియు నా ప్రియమైన పోలీస్ కుటుంబ సభ్యులారా అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు మన దేశంలో ఎప్పుడు శాంతియుతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకుంటూ జై హింద్ జై భారత్.



## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 26 ప్రజాజ్యోతి**




గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయజెండా ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానికి హజరైన జర్నలిస్టులు జాతీయగీతాలాపన చేశారు. ముందుగా రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, బోల్ల అమర్ లు పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి విషయంలో ఎన్ని ఒత్తిడిలు వచ్చినా తగ్గేది లేదని చెప్పారు. ఎన్పీడీసీఎల్ సహాయంతో వెనకవైపు కాంపౌండ్ వాల్, ముందు వైపు, ఉత్తరంవైపు ప్రహరీ గోడ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నిధులతో నిర్మించుకున్నామని అన్నారు. క్లబ్ కాంపౌండ్ లోపల సీసీ, గ్రీనరీని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గుండు సుధారాణి సహకారంతో నెలరోజుల్లో పూర్తి చేయనున్నామని తెలిపారు. క్లబ్ నిధులను ఒక్కపైసా ఖర్చు చేయకుండా దాదాపు 50 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు, చేస్తున్నామని చెప్పిన వేముల జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి గౌరవ సభ్యులకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస రెడ్డి, టీయూడబ్ల్యూజే ,ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరహత్ అలీ, రాంనారాయణ, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, హన్మకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, వివిధ హోదాల్లో ఉన్న వివిధ యూనియన్ల నేతలందరితో కలసి ఈ చారిత్రక కార్యక్రమం చేపట్టనున్నమని ప్రకటించారు.ఇంతటి కార్యక్రమానికి పూనుకున్న సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అదేసమయంలో తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపుని చ్చారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం కలిగిన 200 నుండి 250 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో ఇంటిస్థలాలను అందిస్తామని, వచ్చేనెల 14వ తేదీ నుండి మొదటి వాయిదా చెల్లింపునకు రెడీగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

**ఘనంగా నాగరాజు జన్మదిన వేడుకలు**

క్లబ్ ఆవరణలో ఘనంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జన్మదిన వేడుకలు. పెద్దఎత్తున హజరైన జర్నలిస్టులు.కేకే కట్ చేయించి, గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నేతలు గాడిపెల్లి మధు, గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్, గడ్డం కేశవమూర్తి,నల్లాల బుచ్చిరెడ్డి, బొల్లారం సదయ్య, బోల్ల అమర్, గోకారపు శ్యాం, బొడిగె శ్రీను,అల్లం రాజేష్ వర్మ,యంసాని శ్రీనివాస్,పొడిచెట్టి విష్ణువర్ధన్,వలిశెట్టి సుధాకర్,శ్రీకాంత్, నయీంపాషా,దిలీప్,మంచాల రాజు, అడుప సాంబశివరావు,కిరణ్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, వెంకట్, యువరాజు,రమేష్ తదితరులు పాల్గొని జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం..

**కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారు..**

**పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు ఇన్చార్జిల సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి..**






**పరకాల జనవరి 26 ప్రజాజ్యోతి..**

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ఇన్చార్జిలతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పరకాల పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు మెచ్చే నాయకుల్ని ఎన్నుకుందామని తెలిపారు. పరకాల పట్టణానికి పూర్వవైవం తీసుకురావడానికి ఒక్కొక్కటిగా పనులు చేసుకుంటూ పోతున్నామన్నారు. పరకాల పట్టణానికి కనీస సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యా,వైద్యం కి అధిక ప్రాధాన్యత ఇస్తున్నమని,మోడల్ టౌన్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో పనిచేసి, పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

**గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల పట్టణ కేంద్రంలోని అమరదామండఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది భారత రాజ్యాంగమని, ఏ దేశం వెళ్లిన భారతీయులమని గర్వంగా చెప్పుకుంటున్నాం అంటే దాని కారణం భారత రాజ్యాంగం యొక్క గొప్పతనం అని అన్నారు. గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం, ప్రజాపాలన రెండు కోరుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజాపాలన చూస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యానికి రాజ్యాంగ నిర్మాణానికి తమ ప్రాణాలను అర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**పరకాల నుండి మేడారం వెళ్ళు బస్సులు ప్రారంభం.**

పరకాల పట్టణంలోని అంగడి మైదానంలో పరకాల నుండి మేడారం వెళ్ళు బస్సులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. స్థానిక పరకాల మేడారం క్యాంపు(పశువుల సంత) నుండి 160 బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. జనవరి 31 వరకు ఆర్టీసీ బస్సులను నడుపుతామని అన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలకు 'మహాలక్ష్మి పథకం' కింద ఉచిత ప్రయాణ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేడారం జాతర ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పండుగగా అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ పవిత్ర క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించింది అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి..

**చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..**



**పరకాల జనవరి 26 ప్రజాజ్యోతి**

పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు తీవ్రంగా విమర్శించారు. పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది మరోటని, వారి పాలన మొత్తం అసత్య ప్రచారాలు, మోసాల పునాదుల మీద నడుస్తోందని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయిన అభివృద్ధి పనులకు రంగులు వేసి మళ్లీ ప్రారంభాలు చేయడమే కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట అన్నారు. మా ప్రభుత్వంలో వేసిన శిలాపలకలను ధ్వంసం చేసి కొత్తవి పెట్టి శంకుస్థాపనలు చేయడం తప్ప, పరకాలలో కొత్తగా మంజూరైన అభివృద్ధి పనులు ఒక్కటైనా లేవని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు గల్లంతయ్యాయని, కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా రెండు నెలల పెన్షన్లు, రైతుబంధు ఎగ్గొట్టి లబ్ధిదారులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో ఎక్కడా కొరత లేకుండా అందుబాటులో ఉన్న యూరియా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు లభించడం లేదో ప్రజలు ఆలోచించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేకు పరకాలలో అభివృద్ధి కనిపించడం లేదని వ్యాఖ్యానించడంపై స్పందిస్తూ, ప్రజల్లో తిరిగితే అభివృద్ధి ఉందో లేదో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఒకసారి పరకాల ప్రజలను అడిగితేనే నిజం చెబుతారని అన్నారు. రెండేళ్లుగా వంద పడకల ఆసుపత్రి, దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ -- నాన్ వెజ్ మార్కెట్, డిగ్రీ కాలేజ్ ఎందుకు పూర్తికాలేదో స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామెర చెరువులో ఉన్న బోట్ ఎటు పోయిందో కూడా ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే స్క్యాములు, పర్సంటేజీల ప్రభుత్వం అని వ్యాఖ్యానించిన చల్లా ధర్మారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు పరిపాలనపై పట్టు పూర్తిగా తప్పిందన్నారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు.మేడారంలో క్యాబినెట్ సమావేశం పెట్టినా జాతర పనులు ఇప్పటికీ పూర్తికాలేదని, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదని మండిపడ్డారు. ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

**గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చల్లా ధర్మారెడ్డి.**

పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహత్తర గ్రంథమని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరకాల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు, కో ఆప్షన్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.